**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 15.05.2026** **సమయం: 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. హార్మో  జలసంధి ద్వారా సురక్షితమైన రవాణా ప్రాంతీయ స్థిరత్వానికి, భౌగోళిక ఇంధన, ఆహార భద్రతకు కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నాయకత్వంతో చర్చలు ముగించి ఆయన నెదర్లాండ్స్ బయలుదేరి వెళ్లారు.
2. అత్యవసర పరిస్థితుల్లో రక్షణ సహాయానికి విదేశాల పైన ఆధారపడలేమని, జాతీయ భద్రత ఆత్మ నిర్భరత పైనే ఆధారపడి ఉందనీ రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.
3. ఇంధనం పొదుపు చర్యల్లో భాగంగా సుప్రీం కోర్టు virtual విచారణలతో సహ అనేక చర్యలు ప్రకటించింది.
4. బ్యాంకాక్ లో జరుగుతున్న Thailand Open Badminton పోటీలో మన దేశానికి చెందిన Satwiksairaj Rankireddy Chirag Shetty డబుల్స్ semi-finalsకి చేరుకున్నారు.

............................................................

**EVE PM -UAE:**

ప్రాంతీయ స్థిరత్వంతో పాటు ప్రపంచ ఇంధన  ఆహార భద్రతకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా సురక్షితమైన  ఆటంకం లేని నౌకాయానానికి భారతదేశం మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. అబుదాబిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE) అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో ఈరోజు ఉన్నత స్థాయి చర్చల అనంతరం, ఇటీవల యూఏఈపై జరిగిన దాడులను ప్రధానమంత్రి మోదీ తీవ్రంగా ఖండించారు. తన ఐదు దేశాల పర్యటనలో భాగంగా మొదటి దేశంగా యూఏఈని సందర్శించిన ప్రధానమంత్రి, ఎమిరేట్స్ నాయకత్వానికి  అక్కడి ప్రజలకు భారతదేశం సంఘీభావం తెలుపుతుందని పునరుద్ఘాటించారు. చర్చల అనంతరం, తనకు లభించిన ఘన స్వాగతానికి యూఏఈ నాయకత్వానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఇంధనం, పెట్టుబడులు  సరఫరా గొలుసులతో సహ కీలక రంగాలలో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి

తాను ఎదురుచూస్తున్నట్లు ఆయన ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతకుముందు, ప్రెసిడెన్షియల్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధానమంత్రికి అధికారికంగా ఘనస్వాగతం లభించింది అధ్యక్షుడు అల్ నహ్యాన్ స్వయంగా ఆయనకు స్వాగతం పలికారు. దౌత్య ప్రోటోకాల్‌లో భాగంగా మోదీ విమానం ఎమిరేట్స్ గగనతలంలోకి ప్రవేశించినప్పుడు యూఏఈ ఎఫ్-16 యుద్ధ విమానాలు దానికి రక్షణగా తోడుగా వచ్చాయి. యూఏఈ పర్యటనను ముగించుకున్న ప్రధానమంత్రి, తన పర్యటనలో రెండో దశగా నెదర్లాండ్స్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ చర్చల ఫలితంగా విస్తృత స్థాయి ఒప్పందాలు కుదిరాయి. ఇంధన రంగంలో, భారతదేశ వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలలో యూఏఈ భాగస్వామ్యాన్ని మూడు కోట్ల బ్యారెళ్లకు పెంచడానికి ఇండియా స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్ లిమిటెడ్ అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ (ADNOC) మధ్య వ్యూహాత్మక సహకార ఒప్పందం కుదిరింది. అలాగే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్  అడ్నాక్ మధ్య దీర్ఘకాలిక ఎల్‌పిజి సరఫరా ఒప్పందం కూడా కుదిరింది. భారతదేశంలో ఐదు బిలియన్ అమెరికన్ డాలర్ల యూఏఈ పెట్టుబడులను ప్రకటించారు.

........NSD

**JAISHANKAR- MALAYSIA FM:**

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 'బ్రిక్స్ ఇండియా 2026' (BRICS India 2026) విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా మలేషియా విదేశాంగ మంత్రి మొహమ్మద్ హాసన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో, ఈ ఏడాది ఆరంభంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మలేషియా పర్యటన సందర్భంగా కుదిరిన ఫలితాల అమలుతో పాటు, ఇరు దేశాల మధ్య ఉన్న 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' (Comprehensive Strategic Partnership) పురోగతిని సమీక్షించినట్లు డాక్టర్ జైశంకర్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

........NSD

**IRAN FM:** పశ్చిమాసియాలో శాంతి స్థాపన కోసం భారతదేశం మరింత గొప్ప పాత్రను పోషించగలదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్‌కు సంబంధించి ఏ సమస్యకైనా సైనిక పరిష్కారం అనేది లేదని స్పష్టం చేశారు. హోర్ముజ్ జలసంధి గుండా అన్ని నౌకలు ప్రయాణించడానికి సహాయం చేయడానికి ఇరాన్ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధిలో

పరిస్థితి చాలా క్లిష్టంగా ఉందని, పశ్చిమాసియా సంక్షోభంపై చర్చల ద్వారా కుదిరే ఒప్పందం తప్ప మరో పరిష్కారం ఉండబోదని అరాగ్చీ పేర్కొన్నారు. భారతదేశం పోషించే ఎటువంటి నిర్మాణాత్మక పాత్రనైనా ఇరాన్ స్వాగతిస్తుందని ఇరాన్ విదేశాంగ మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.

........NSD

**RAJNATH SINGH- DEFENCE PROJECTS**:

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుతో కలిసి అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (AMCA) ప్రోగ్రామ్ ఫెసిలిటీకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి రక్షణ మంత్రి మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఈ రక్షణ ప్రాజెక్టులు జాతీయ భద్రతను బలోపేతం చేస్తాయని, పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేస్తాయని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. క్లిష్టమైన భద్రతా పరిస్థితుల్లో భారత్ విదేశాలపై ఆధారపడలేదని, నిజమైన జాతీయ భద్రత స్వయం సమృద్ధిపైనే ఆధారపడి ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆత్మనిర్భర్ భారత్ చొరవతో స్వదేశీ రక్షణ ఉత్పత్తుల తయారీయే బలమైన ఆత్మవిశ్వాసం కలిగిన భారతదేశానికి పునాది అని ఆయన అభివర్ణించారు. భారతదేశ రక్షణ రంగంలో జరుగుతున్న మార్పులను వివరిస్తూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం కింద దేశీయ రక్షణ ఉత్పత్తి 2014లో 46,000 కోట్ల రూపాయల నుండి ఇప్పుడు 1.54 లక్షల కోట్ల రూపాయలకు పెరిగిందని రక్షణ మంత్రి తెలిపారు. అలాగే రక్షణ ఎగుమతులు 2014లో 600 కోట్ల రూపాయల నుండి దాదాపు 40,000 కోట్ల రూపాయలకు పెరిగాయని, ఇది భారతదేశ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ సామర్థ్యాలకు నిదర్శనమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

........NSD

**REV. PRADHAN-BRIEFING**:

విద్యార్థుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని పేర్కొంటూ, వచ్చే నెల **21న** నీట్ యూజీ రీ-ఎగ్జామినేషన్ నిర్వహించనున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. అభ్యర్థులు వచ్చే నెల 14 నుండి తమ అడ్మిట్ కార్డులను పొందవచ్చని అన్నారు. పరీక్షా విధానంలో

పారదర్శకత కోసం వచ్చే ఏడాది నుండి OMR స్థానంలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానాన్ని ప్రవేశపెడతామని తెలిపారు.

**బైట్ ... ప్రధాన్**

NTA లో సంస్కరణలు చేపట్టి, విద్యా మాఫియా కుట్రలను అరికడతామని హామీ ఇచ్చారు. అర్హులైన విద్యార్థులకు అన్యాయం జరగకుండా పరీక్షా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

........NSD

## SC- VIRTUAL HEARINGS:

పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం నేపథ్యంలో, ఇంధన వినియోగాన్ని తగ్గించాలన్న కేంద్ర ప్రభుత్వ పిలుపునకు అనుగుణంగా సుప్రీంకోర్టు ఈరోజు పలు పొదుపు చర్యలను ప్రకటించింది. ఇందులో భాగంగా మిసెలేనియస్ (miscellaneous) రోజుల్లో వర్చువల్ విచారణలు, న్యాయమూర్తుల కార్-పూలింగ్ (car-pooling) రిజిస్ట్రీ సిబ్బందికి 'వర్క్ ఫ్రమ్ హోమ్' (WFH) సదుపాయాలను కల్పించింది. సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ భరత్ పరాశర్ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం.. సోమవారాలు, శుక్రవారాలు లేదా మిసెలేనియస్ రోజులుగా ప్రకటించిన ఇతర రోజులలో లిస్ట్ చేయబడిన కేసులు, అలాగే పాక్షిక పని దినాలలో చేపట్టే విచారణలు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కేవలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే జరుగుతాయి.

........NSD

## WB-SUSPENSION:

పశ్చిమ బెంగాల్ లో ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ ఘటనకు సంబంధించి ముగ్గురు ఐపిఎస్ (IPS) అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. కోల్‌కతా మాజీ పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్, మాజీ డెప్యూటీ కమిషనర్ (సెంట్రల్) ఇందిరా ముఖర్జీ, మాజీ డెప్యూటీ కమిషనర్ (నార్త్) అభిషేక్ గుప్తాలను విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు, బాధితురాలి తల్లిదండ్రులకు డబ్బు ఆశజూపినందుకు ప్రభుత్వ అనుమతి లేకుండా మీడియా సమావేశాలు నిర్వహించినందుకు గానూ సస్పెండ్ చేశారు. వీరిపై రాష్ట్ర ప్రభుత్వం శాఖాపరమైన విచారణ జరుపుతుందని ముఖ్యమంత్రి సువేందు అధికారి ఈరోజు మీడియాకు తెలిపారు. 2024 ఆగస్టులో ఒక వైద్యురాలిపై అత్యాచారం హత్య జరిగిన విషయం తెలిసిందే. ........NSD

**SOUTHWEST MONSOON**:

నైరుతి రుతుపవనాలు ఈ నెల 26వ తేదీన కేరళను తాకే అవకాశం ఉందని, దీనికి నాలుగు రోజుల అటు ఇటుగా (Plus-Minus) మార్పు ఉండవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. సాధారణంగా కేరళలో నైరుతి రుతుపవనాల రాక జూన్ 1వ తేదీన ఉంటుంది. రాబోయే 24 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, అండమాన్ సముద్రం అండమాన్ నికోబార్ దీవులలోకి నైరుతి రుతుపవనాలు విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

........NSD

**REV THAILAND OPEN**:

థాయ్‌లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్‌లో, భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జంట సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి చిరాగ్ శెట్టి బ్యాంకాక్‌లో సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. ఈరోజు జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో వారు జపాన్‌కు చెందిన తకుమి నోమురా యుయిచి షిమోగామి జంటను 21-12, 21-13 తేడాతో ఓడించారు. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పివి సింధు జపాన్‌కు చెందిన అకానె యమగుచి చేతిలో 21-19, 18-21, 15-21 తేడాతో ఓటమి పాలయ్యారు. కాగా, పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో లక్ష్య సేన్ ఈ సాయంత్రం థాయ్‌లాండ్‌కు చెందిన కున్లావుత్ విటిడ్సర్న్‌తో తలపడనున్నారు.

........NSD

**EVE PM -UAE:** Prime Minister Narendra Modi today reiterated India's support for safe and unimpeded navigation through the Strait of Hormuz, underscoring its importance for regional stability as well as global energy and food security. After high-level talks with UAE President Sheikh Mohamed bin Zayed Al Nahyan in Abu Dhabi, Prime Minister Modi strongly condemned recent attacks on UAE. Marking the first stop of his five nation tour, the Prime Minister reaffirmed India's solidarity with the leadership and people of the Emirates. During the discussions, Following the engagements, Modi expressed gratitude to the UAE leadership for the warm reception, noting in a social media post that he looked forward to strengthening cooperation across key areas including energy, investment, and supply chains. On arrival, the Prime Minister was given a ceremonial welcome at the Presidential Airport and received personally by President Al Nahyan. UAE F-16 fighter jets also

escorted his aircraft as it entered Emirati airspace, in a notable gesture of protocol. Concluding his UAE visit, the Prime Minister left for the second leg of his tour to Netherlands. The talks yielded a wide range of agreements. On energy, India's Strategic Petroleum Reserves Limited and Abu Dhabi National Oil Company signed a strategic collaboration agreement to raise UAE's participation in India's strategic petroleum reserves to thirty million barrels. A long-term LPG supply arrangement between Indian Oil Corporation and ADNOC was also concluded. Five billion US dollars in UAE investment into India was announced.

**JAISHANKAR- MALAYSIA FM:**
External Affairs Minister S. Jaishankar today met Malaysia’s Foreign Minister Mohamad Hasan on the sidelines of BRICS India 2026 Foreign Ministers Meeting in New Delhi. In a social media post, Dr Jaishankar said that during the meeting, they reviewed the progress of the Comprehensive Strategic Partnership between the two countries, including follow-up on the outcomes from Prime Minister Narendra Modi’s visit to Malaysia earlier this year.

**IRAN FM:**
Foreign Minister of Iran Abbas Araghchi has said that India can play a greater role for peace in West Asia. Addressing a press conference in New Delhi today, Mr Araghchi said, there is no military solution to anything related to Iran. He said, Iran is ready to help pass all vessels through the Strait of Hormuz. Mr Araghchi added that the situation in Strait of Hormuz is very complicated now. He said, there can not be any solution other than a negotiated settlement on the West Asia crisis. The Iranian Foreign Minister said, Iran will welcome any constructive role by India.

**RAJNATH SINGH- DEFENCE PROJECTS**:

Union Defence Minister Rajnath Singh laid foundation for Advanced Medium Combat Aircraft (AMCA) programme facility at Puttaparthi in Sri Sathya Sai district of Andhra Pradesh along with Chief Minister N Chandrababu Naidu today. Addressing the gathering, Defence Minister Rajnath Singh said Andhra Pradesh is emerging as a major pillar of India’s Atmanirbhar Bharat and Make in India defence vision. He stated that the newly launched defence projects would strengthen national security, accelerate industrial growth and create large-scale employment opportunities for youth. Mr. Singh said India could

no longer depend on foreign countries during critical security situations and stressed that true national security must rest on self-reliance. He described indigenous defence manufacturing as the foundation of a strong and confident India under the Atmanirbhar Bharat initiative. Byte

Highlighting the scale of transformation in India's defence sector, Defence Minister said domestic defence production had increased from 46,000 crore rupees in 2014 to 1.54 lakh crore rupees now under Prime Minister Narendra Modi's Make in India programme. He added that defence exports had surged from 600 crore rupees in 2014 to nearly 40,000 crore rupees, reflecting India's growing global manufacturing capabilities. Union Civil Aviation Minister K. Ram Mohan Naidu, State Ministers, public representatives and officials were present

**SC- VIRTUAL HEARINGS:**

The Supreme Court today announced a series of fuel conservation measures, including virtual hearings on miscellaneous days, car-pooling by judges and Work From Home (WFH) arrangements for registry staff. The move is in line with the Centre's broader push to cut fuel consumption amid the ongoing West Asia crisis. In a circular issued by Secretary General Bharat Parashar, the apex court said that matters listed on miscellaneous days -- Mondays, Fridays or such other days declared as miscellaneous -- as well as matters taken up during partial working days, will now be heard only through video-conferencing until further orders.

**WB-SUSPENSION**:

Three IPS officers have been suspended by the Government of West Bengal in connection with the RG Kar Medical College case. Vineet Goyal, the former Commissioner of Kolkata Police; Indira Mukherjee, the former Deputy Commissioner (Central); and Avishek Gupta, the former Deputy Commissioner (North), were suspended today due to alleged dereliction of duty, offering money to the victim's parents, and conducting media briefings without government authorization. Chief Minister Suvendu Adhikari informed the media today that a departmental inquiry would be conducted against them by the state government. The victim, a doctor, was raped and murdered in August 2024.

**SOUTHWEST MONSOON**:

The southwest monsoon is likely to set in over Keralam on 26th May with a model error of (Plus-Minus) four days. The normal date for Southwest monsoon arrival over Kerala is 1st June. India Meteorological Department has said that the conditions are favourable for the advance of southwest monsoon over parts of south Bay of Bengal, Andaman Sea and Andaman and Nicobar Islands during next 24 hours. Kerala is always the first state to receive the southwest monsoon.

**REV THAILAND OPEN**:

In Thailand Open Badminton, India’s top men’s doubles pair Satwiksairaj Rankireddy and Chirag Shetty advanced to the semi-finals in Bangkok. They defeated Japanese pair of Takumi Nomura and Yuichi Shimogami 21-12, 21-13 in the quarter-final match today. In Women's Singles, two-time Olympic medallist PV Sindhu lost to Akane Yamaguchi of Japan 21-19, 18-21, 15-21 in the quarterfinals. Lakshya Sen will face Thailand's Kunlavut Vitidsarn in the Men's singles quarterfinals this evening.